పిల్లల కొరకు బైబిలు

బహుమతులు

# మోసగాడైన యాకోబు



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: M. Maillot; Lazarus

దత్తత చేసుకున్న వారు: M. Kerr; Sarah S.

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children

www.M1914.org

BFC
PO Box 3
Winnipeg, MB R3C 2G1
Canada

©2015 Bible for Children, Inc.

అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.



దేవుడు మనకు బిడ్డలను
ఇవ్వబోతున్నాడా? అది
ఎంత అద్భుతం! ఇస్సాకు
రిబ్కాలు ఎంతో
సంతోషించిఉంటారు.
దేవుడు వారికి కవల
పిల్లలను ఇవ్వబోతున్నాడు.

రిబ్కా గర్భంలో పిల్లలిద్దరూ
పెనుగులాడారు.
ఈవిషయమై రిబ్కా
దేవుని ప్రార్థించినపుడు
పుట్టబోయే పిల్లలు
రెండు జనములకు
నాయకులవుతారని
వారిలో చిన్నవాడు
గొప్పవాడవుతాడని
దేవుడు చెప్పాడు.
వాస్తవానికి జ్యేష్ఠుడు
(పెద్దకుమారుడు)
గొప్పవాడు కావాలి.
రిబ్కాకు ఇద్దరు కవల
పిల్లలు పుట్టారు.



పుట్టిన కవలలిద్దరూ ఒకలా లేరు. పెద్దవాడు ఏశావు ఎక్కువ రోమములు కలిగి మంచి వేటగాడయ్యాడు. చిన్నవాడైన యాకోబు సాధువుగా ఇంటి దగ్గరే ఉండేవాడు. ఇస్సాకు ఏశావును ఎక్కువగా ప్రేమించాడు. రిబ్కా యాకోబును చాలా ఎక్కువగా ప్రేమించింది.



ఒక దినాన్న ఏశావు ఆకలిగొని యాకోబును భోజనం ఇవ్వమని అడిగాడు.  యాకోబు తెలివగా ఏశావు జ్యేష్ఠత్వపు హక్కును ఇమ్మని అడిగాడు. జ్యేష్ఠుడైన ఏశావు దేవుడు తనకిచ్చిన వాగ్దానాలను నిర్లక్ష్యంతో యాకోబుకు అమ్ముకున్నాడు. ఇప్పుడు యాకోబు తన తండ్రి ఇస్సాకు తరువాత ఇంటి వ్యవహారాలన్నింటిని చూస్తాడు.



ఒక రోజు రాత్రి దేవుడు ఇస్సాకుతో ఇలా మాట్లాడాడు. “నేను నీతండ్రియైన అబ్రాహాము దేవుడను, నేను నీకు తోడుగా ఉంటాను. నీ సంతానాన్ని నేను ఆశీర్వదిస్తాను.” ఇస్సాకు దేవుని యెడల భయభక్తులు కలిగినవాడైనను, ఏశావు దేవుని ఎరుగని హిత్తీయులలో ఇద్దరిని పెండ్లిచేసుకున్నాడు.





ఇస్సాకు వృద్ధుడయ్యాడు. తన కుమారుడైన ఏశావుతో "నాకు మంచి వేటను తెచ్చి భోజనం సిద్ధపరచు." నేను దానిని తిని "నిన్ను ఆశీర్వదిస్తాను." ఇది తండ్రి తన కుమారునికిచ్చే ప్రత్యేకమైన ఆశీర్వాదం. ఏశావు వేటకు బయలుదేరాడు. ఈ విషయాలన్నింటిని రిబ్కా వినింది. యాకోబు మాత్రమే ఆశీర్వదింపబడాలని ఆమె అనుకుంది.



రిబ్కా ఇస్సాకు ఎక్కువగా ఇష్టపడే భోజనమును సిద్ధపరచి ఏశావు బట్టలను యాకోబుకు వేసి రోమములు గల జంతు చర్మములతో చేతులమీదా మరియు మెడమీదా కప్పింది. ఇస్సాకుకు చూపు సరిగాలేనందున (మందదృష్టి) ఈ మోసాన్ని తెలుసుకోలేకపోయాడు.

రిబ్కా సిద్ధపరచిన భోజనమును
యాకోబు ఇస్సాకు వద్దకు
తెచ్చాడు. “నీవు యాకోబులా
అనిపిస్తున్నావు, కాని
నీ చేతులు  ఏశావు చేతుల్లా
ఉన్నాయి” అన్నాడు ఇస్సాకు.
భోజనము తినిన తర్వాత
ఇస్సాకు యాకోబును
ఆశీర్వదించాడు.





యాకోబు వెళ్ళిన వెంటనే ఏశావు వేట మాంసమును వండి తన తండ్రి వద్దకు తెచ్చాడు. తనను యాకోబు మోసగించాడని ఇస్సాకు గ్రహించాడు. “నేను యాకోబును ఆశీర్వదించాను, దానిని మార్చలేను” అని ఇస్సాకు ఏశావుతో అన్నాడు. ఏశావు హృదయం పగతో నిండి యాకోబును చంపాలని నిశ్చయించుకున్నాడు.

ఏశావు తన తమ్ముడికి హానితలపెట్టాలనుకుంటున్న విషయాన్ని రిబ్కా తెలిసికొని ఆమె యాకోబుతో “నీవు నీ మామ ఇంటికి వెళ్ళు,” “నీవు నీ అన్నకు చేసినది అతడు మరిచిపోయేవరకు అక్కడనే ఉండు” అని చెప్పింది. ఇస్సాకు తన కుమారుడైన యాకోబుతో “నీతల్లి బంధువులలో మాత్రమే ఒకరిని పెళ్ళి చేసుకోమని చెప్పాడు”. యాకోబు తన ఇంటిని విడిచిపెట్టాడు.



ఆ రాత్రి యాకోబు
ఒక రాతిని తలగడగా
చేసుకొని దానిపై
నిద్రపోయాడు. బహుశా
ఒంటరిగా ఉండడంవలన
భయపడిఉండవచ్చు. కాని
వాస్తవానికి యాకోబు
ఒంటరిగా లేడు.
దేవుడు యాకోబుకు
కలలో కనిపించి
మాట్లాడాడు.



దేవుడు యాకోబు “నేను నీతండ్రియైన అబ్రాహాము, ఇస్సాకుల దేవుడను, నేను నీకు తోడుగా ఉన్నాను. నీ ద్వారా అందరూ ఆశీర్వదింపబడతారు.” దేవుడు మాటలాడుట ముగించాక యాకోబు మేల్కొని భయపడ్డాడు.

యాకోబును తన మామయైన లాబాను
ఆహ్వానించాడు. తన మామ కూతురు రాహేలును
ప్రేమించి ఆమెను పెండ్లి చేసుకొనుటకు
ఏడేళ్ళు లాబాను దగ్గర పని చేశాడు.
కాని యాకోబుకు వివాహమైన
రాత్రి లాబాను యాకోబును
మోసగించాడు.



రాహేలుకు బదులుగా
లేయాను యాకోబు
వద్దకు పంపించాడు.

“నీవు నన్ను మోసగించావు” అని యాకోబు లాబానుతో అన్నాడు. ఇంకొక ఏడేళ్ళు పనిచేస్తే రాహేలునిచ్చి పెండ్లి చేస్తానని లాబాను అన్నాడు. యాకోబు దీనికి అంగీకరించాడు. బహుశా యాకోబు తన తండ్రిని మరియు తన అన్నను తాను మోసగించిన విషయం గుర్తుతెచ్చుకొనిఉంటాడు.



యాకోబుకు పదకొండుమంది
కుమారులు పుట్టారు. అనేక
సంవత్సరాలు గడచిన తర్వాత
తన కుటుంబాన్ని కానానుకు
తీసుకెళ్ళాలనుకున్నాడు. కానానులో
యాకోబు తల్లిదండ్రులు ఉన్నారు.
తనమీద పగబట్టిన ఏశావుకూడా
అక్కడే ఉన్నాడు.



యాకోబు కానానుకు
వెళ్ళడం క్షేమమేనా? ఒక రోజు
దేవుడు యాకోబును కానానుకు
తిరిగివెళ్ళమని చెప్పాడు. యాకోబు
తన కుటుంబమంతటిని మరియు
తన మందలన్నింటిని తీసుకొని
కానానుకు బయలుదేరాడు.



అది ఎలాంటి ప్రయాణం! ఏశావు నాలుగువందలమందితో వచ్చి యాకోబును కలిసాడు. ఏశావు యాకోబుకు ఎలాంటి హాని తలపెట్టలేదు. ఏశావు పరుగెత్తుకువెళ్ళి యాకోబును హత్తుకున్నాడు. ఇప్పుడు అన్నదమ్ములు ఇద్దరూ కలిసిపోయారు.



యాకోబు తన ఇంటికి క్షేమంగావెళ్ళాడు.

మోసగాడైన యాకోబు

ఈ కథను మనము బైబిలులో

ఆదికాండము **25-33**

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

# ముగింపు

6

60

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్థన చేయుము.

ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.